భారత-పాక్ పోరాటంలో బ్రిటన్ వైఖరిని సమర్థిస్తూ ప్రధాని విల్సన్ ప్రకటన

లండన్ జనవరి, 5 రాయిటర్

గత సెప్టెంబరులో జరిగిన భారత-పాకిస్తాన్ పోరాటసమయంలో బ్రిటిష్ పాకిస్తాన్ పట్ల పక్షపాతంగా వ్యవహరించిందన్న ఆరోపణలను బ్రిటిష్ ప్రధానమంత్రి హెరాల్డ్ విల్సన్ నేడు నిరాధారములని త్రోసివుచ్చారు.

బ్రిటిష్ పార్లమెంటులో అభిప్రాయాలను సరిచేసి అంతకుముందే ఐక్యరాజ్యసమితి చేసిన పోరాట విరమణ విజ్ఞప్తి దృష్ట్యా తాను ఇండియా పాకిస్తాన్‌పై దురాక్రమణ చేసిందని ప్రకటించవలసి వచ్చిందని విల్సన్ అన్నారు.

ఇటీవల ఇండియాను పర్యటించిన బ్రిటిష్ పార్లమెంటరీ ప్రతినిధివర్గనాయకుడు, నోయెల్ బేకర్ భారతీయనాయకులు బ్రిటన్ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నారని బ్రిటన్ పాకిస్తాన్‌ను బలపరుస్తోందని ఆరోపిస్తున్నారని, బ్రిటిష్ ప్రభుత్వం, రేడియో, పత్రికలు, భారతదేశానికి వ్యతిరేకంగా తమ వైఖరులను ప్రకటించారని విమర్శించారనీ, పేర్కొంటూ, బ్రిటిష్ ప్రధాన మంత్రికి ఒక సుదీర్ఘమైన లేఖ వ్రాసారు.

ఆ లేఖకు సమాధానమిస్తూ కాశ్మీర్‌లో దురాక్రమణ దారుల ప్రవేశాన్ని బ్రిటన్ కూడా ఖండించిందని విల్సన్ అన్నారు. అయితే, అప్పట్లో తమకు అందిన సమాచారం ప్రకారం భారత సైన్యాలు అత్యధిక సంఖ్యలో పాకిస్తాన్ పంజాబ్ రాష్ట్రంపై దాడి చేసాయని. వాటి గమ్యస్థానం సుస్పష్టంగా ఎవరూ చెప్పలేరని. పోరాటం మొదలు పాకిస్తాన్‌కుకూడా విస్తరించే అవకాశమున్నదనీ ఉభయదేశాలలోని అల్పసంఖ్యాక వర్గాలు దారుణ పరిస్థితులకు లోనుగావచ్చునని తెలియవచ్చినందున తాను ఆవిధంగా ప్రకటించవలసి వచ్చిందని విల్సన్ చెప్పారు.

అంతకుముందే పాకిస్తాన్ అంతర్జాతీయ సరిహద్దులను అతిక్రమించి చాంబ్ రంగంలో కాశ్మీర్‌లో ప్రవేశించిన విషయం ప్రస్తావించకుండా ఉండటానికి విల్సన్ ఒకే కారణం ఉదాహరించారు. పాకిస్తాన్ స్వతంత్రంగా అంతర్జాతీయ సరిహద్దులను దాటినట్లు ఒప్పుకోలేదు. కాబట్టి, కాశ్మీర్ విషయం ఐక్యరాజ్యసమితి పేర్కొన్నలేదని విల్సన్ అన్నారు.

కానీ, తన ప్రకటనపై భారత దేశంలో తీవ్ర అసంతృప్తి చెలరేగిందనే విషయం, తనకూ తెలుసని విల్సన్ అంగీకరించారు.

విదేశ విలేకరులకు ప్రచారసంస్థలకు భారతదేశం వార్తా సేకరణకు సరియైన సౌకర్యాలు కల్పించలేదు కాబట్టి పాకిస్తాన్ ఈ విషయంలో తగిన శ్రద్ధ తీసుకొన్నదికాబట్టియుద్ధవార్తలు బ్రిటిష్ పత్రికలలో, ఎక్కువగా పాకిస్తాన్ నుండి వచ్చినవే ప్రకటిత మయ్యాయని విల్సన్ అన్నారు.

నోయెల్ బేకర్ లేఖకు సమాధానమిస్తూ వి.ఐ.పి. అధిపతి సర్ హ్యూగ్రీన్ మొదటిసారి కూడా కాశ్మీర్ విషయంలో, బ్రిటిష్ ప్రజాభిప్రాయం భారతదేశానికి వ్యతిరేకంగా ఉన్నదని చెప్పారు అయినప్పటికి వార్తా ప్రసారంలో సాధ్యమైనంత వరకూ వి.ఐ.పి. వాస్తవ సమాచారాన్నే ప్రసారం చేసిందని ఆయన అన్నారు. ఉభయ దేశాలలో అప్పట్లో ఉంటున్న పరిస్థితులలో, వి.ఐ.పి. విలేకరులు తమకు వీలైనంత వరకూ అధికార పూర్వకంగా ప్రకటితమైనవార్తల మీద ఆధారపడి ఉండవలసి వచ్చింది. చివరకూ ఉభయ దేశాలు కూడా వి.ఐ.పి. సరిగ్గా వార్తా ప్రసారాలు చేయటం లేదనే ఆరోపించాయని సర్ హ్యూగ్రీన్ అన్నారు.

కొసిగిన్ విజ్ఞప్తి

(1వ పేజీ తరువాయి)

ఏకీభవించారని తెలుస్తోంది.

కానీ దురాక్రమణదారులను నిర్మూలించవలసిన బాధ్యత భారత దేశంపై వున్నదని కొసిగిన్ అభిప్రాయపడుతున్నారు. దురాక్రమణదారులతో తనకేమీ సంబంధం లేదంటోంది కాబట్టి ఇండియా తన ఇష్టము వచ్చినట్లు దురాక్రమణదారులపై చర్యలుతీసుకోవచ్చునని కొసిగిన్ అన్నారు.

అవసరమైతే ఉభయనాయకులసంభాషణలలో తాను ప్రవేశించగలనని కొసిగిన్ సూచిస్తే, అలాటి అవసరమేమీ కలుగ లేదని శ్రీ శాస్త్రి అన్నారు.

ఎలాగైనా భారత, పాకిస్తాన్ సంప్రతిపులు జయప్రదం చేయాలని, ఫలితంపై సోవియట్ యూనియన్ కూడా ఆధారపడి ఉన్నదని, కొసిగిన్ శ్రీ శాస్త్రిని కోరారని తెలుస్తోంది.

ఏ విధంగానైనా తాష్కెంట్ సమావేశాన్ని భగ్నం చేయాలని పశ్చిమ దేశాల విలేకరులు ప్రయత్నిస్తున్నారని కొసిగిన్ భారత ప్రధానమంత్రి శ్రీ శాస్త్రితో చెప్పినట్లు తెలుస్తోంది.

తాష్కెంట్ సమావేశంపై పశ్చిమ దేశాల పత్రికలలో వివిధ రకాలుగా ప్రకటిస్తున్నారని. సమావేశం విఫలం కాక తప్పదని పశ్చిమదేశాల విలేకరులు వ్రాస్తున్నారని కొసిగిన్ చెప్పారు.

ప్రవ్దా పత్రిక తన సంపాదకీయంలో న్యూఢిల్లీలోని "వాషింగ్టన్ పోస్టు" విశ్లేషణని తీవ్రంగా విమర్శించింది. ఆ విశ్లేషణ తాష్కెంట్ సమావేశం వలన సఫలితాలేమి కలగవని తన పత్రికలో ప్రకటించాడు.

స్వరణ్ సింగ్, భుట్టో చర్చలు

తాష్కెంట్ జనవరి 5 పి.టి.ఐ

ప్రధానిలాల్ బహదూర్ శాస్త్రి ప్రెసిడెంటు అయూబ్ ఖాన్‌లమధ్య చర్చలకు ఎజెండాను గూర్చిపాక్ విదేశాంగమంత్రి జడ్.ఎ. భుట్టో, భారత విదేశ వ్యవహారాల మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ నేడు చర్చలు జరిపారు.

ఈ సమావేశం రేపు కూడా జరుగుతుంది.

భారత పాకిస్తాన్ వివాదాలకు ప్రధాన కారణం ఇటీవలి సంఘర్షణేనని, అందువల్ల ఉభయదేశాలు బలప్రయోగానికి స్వస్తిచెప్పాలని నేటి సమావేశంలో శ్రీ స్వరణ్ సింగ్ భారతదేశ వైఖరిని పునరుద్ఘాటించారు.

వివాదాలకు కాశ్మీర్ సమస్యే ప్రధానంగా కారణమని భుట్టో అన్నారు. భారత-పాక్ వివాదాలకు కాశ్మీర్ ఒక సాకు మాత్రమేనని స్వరణ్ సింగ్ సమాధానం చెప్పారు.

చర్చలు స్నేహపూర్వక వాతావరణంలో జరిగాయని చెబుతున్నారు.

భుట్టో కాశ్మీర్ సమస్యను గూర్చి ఎక్కువగా ప్రస్తావన తీసుకురాలేదని, వివాదం చెలరేగకుండా చూడాలనే ఆశ్రిత ఆయనలో గోచరించిందని చెబుతున్నారు. భుట్టో, స్వరణ్ సింగ్ తమ చర్చల సారాంశాన్ని తమ నాయకులకు నివేదిస్తారు.

ఎజెండాలో కాశ్మీర్ సమస్యను కూడా చేర్చాలని పాకిస్తాన్ పట్టుపట్టడంతో విదేశాంగమంత్రులసమావేశాలలో నేడు ఒక అంగీకారానికి రాలేక పోయారు.

పాక్ విదేశాంగ మంత్రి భుట్టో కాశ్మీర్ ను గూర్చి ప్రస్తావించారు కాశ్మీర్ సమస్య పరిష్కారమయ్యే వరకు ఉభయ దేశాల మధ్య శాంతి సాధ్యంకాదని భుట్టో అన్నట్లు తెలుస్తున్నది.

రక్షణమంత్రి చవాన్, పాక్ వాణిజ్యమంత్రి గులామ్ ఫరూక్ ఉభయ దేశాల అధికారులుకూడా యీ సమావేశానికి హాజరైనారు. ఇదే భుట్టో స్వరణ్ సింగ్ మాత్రమే ప్రసంగించారు.

మొహియుద్దీన్ మృతి

(1వ పేజీ తరువాయి)

నారు, ఆయన ఎన్నికలను సవాలు చేస్తూ దాఖలుచేసిన ఒక పిటిషన్‌ను పురస్కరించుకొని ఎలక్షన్ ట్రిబ్యునల్ ఇటీవల ఆయన ఎన్నికను రద్దు చేసినది.

శ్రీ అహ్మద్ మొహియుద్దీన్ 1898 సంవత్సరం అక్టోబర్ 10వ తేదీన హైదరాబాద్‌లో జన్మించారు. అలీగఢ్ కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయాలలో విద్యాభ్యాసం చేశారు.

పూర్వ హైదరాబాద్ సంస్థానంలో జాతీయ పునర్నిర్మాణ శాఖలో కొంతకాలం ఉద్యోగంచేశారు. 1927-30 మధ్య కాలంలో నిజామ్ కాలేజీలో ఎకనామిక్స్ ప్రొఫెసర్‌గా పనిచేశారు. సంస్థానంలో బ్యాంకింగ్ వ్యాపారం పరిస్థితిని గురించి పరిశ్రమలు చేయడానికి సహకార బ్యాంకుల పరిస్థితి గురించి పరిశ్రమలు చేయడానికి హైదరాబాదు ప్రభుత్వం ఏర్పాటుచేసిన విచారణ సంఘాలకు కార్యదర్శిగా పనిచేశారు. 1938 నుండి 1948 సంవత్సరం వరకు వాణిజ్య పరిశ్రమల శాఖ డైరెక్టర్‌గా పనిచేశారు. 1939లో కాంగ్రెసు పర్యాటనచేసిన జాతీయ ప్రణాళికా కమిటీలో హైదరాబాద్ ప్రతినిధిగా నియమించబడినారు. ఆ తరువాత కొంత కాలం హైదరాబాద్ స్టేట్ బ్యాంకు కార్యదర్శిగా కార్మిక శాఖ కార్యదర్శిగా పనిచేశారు.

1958, 1962 సంవత్సరాల మధ్య కాలంలో కేంద్రంలో పౌర విమానయానశాఖ ఉపమంత్రిగా పనిచేశారు.

ఆ తరువాత తిరిగి 1964 జూన్ నెలలో కేంద్రంలో రవాణా మంత్రిత్వశాఖ ఉపమంత్రిగా నియమించబడినారు.

"బానామతి" భీభత్సం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

నికిందరాబాద్, జనవరి 5

నేడుఉదయం "ఆంధ్రభూమి" ప్రతినిధి సికింద్రాబాద్ "బానామతి" ప్రదర్శనం స్వయంగా చూడటానికి వెళ్ళారు. అక్కడ 2 గంటలసేపు అయనదర్శనం ఇచ్చారు. ఆయన అక్కడ ఉండగానే 11 గంటలప్పుడు ఒక పూరింటి కప్పు మధ్యనుండి అగ్ని జ్వాలలు బయలు దేరాయి.

దాతార్ ఆవరణలో నివసిస్తూఉన్న వీధి ప్రజానీకంవెట్ట భగవంతుడి దయ తప్పితే మరో ఏమో మాత్రంగా అగ్నికి ఆహుతి అవుతున్నవారి పూరిళ్ళనువదలి ఈ శీతాకాలంలో డిసెంబర్ 23 తేదీ నుండి దాదాపు 30 కుటుంబాలుపించల పాలైనారు.

ఆవరణలో కాపురముండే హారు రైల్వేలోను, ఆర్.టి.సి.లోనూ. కళాసీలుగా ఫిట్టర్లుగా మెకానిక్‌లుగాపనిచేసే వారు. వారు ఆఫీసులకు నెలవు పెట్టి ఇంటివద్ద భార్యాపిల్లలను వారి స్వల్ప పాటి ఆస్తిని రక్షించుకోటానికి. రాత్రింబగళ్ళ భయంతో, నిద్రా నిద్రాహారాలు లేకుండా. వాయువ్వడు. ఏమూల అగ్ని ప్రమాదం తలఎత్తుతుందోనని కాచుకు కూర్చొని ఉంటున్నారు.

అగ్నిజ్వాల తలఎత్తగానే, వారు ఆర్పివేసినా. మళ్ళీ ఆవెంటనే లేకపోతేనేవటికి అక్కడో లేమరోచోటోమంటలు బయలు దేరుతున్నాయి. ఎంతకాలమని సెలవు పెట్టి ఇంటిపద్ద కూర్చోగలరు? పోనీ మరెక్కడికయినా వెళ్లుదామంటే, మూటాముల్లె కట్టుకొని ఎక్కడికని వెళ్ళగలరు?

దగ్గరే నివసిస్తున్న మహారాష్ట్ర యువతి శ్రీమతిమనాజాయ్ "ఆంధ్రభూమి" ప్రతినిధితో ఈవిషాదసంఘటనను గురించి మాట్లాడుతూ. పట్టపగలే, ఎవరో ఒక స్త్రీ రూపం చేతులో నిప్పు పట్టుకొని గుడిసెల వెంబడి నిలువబడి ఉండగా, తాను కళ్లార చూచానని చెప్పింది. తానుకూడా ఈ దృశ్యం చూచానంటూ, మరో వృద్ధస్త్రీ శ్రీమతి మహాలక్ష్మి చెప్పింది.

ఈ ఆవరణలో చాల మంది, గత 30 సంవత్సరాలుగా సెలకు 8 నుండి 6 రూపాయలవరకూ అద్దెలు చెల్లించుకొంటూ నివసిస్తున్నారు. ఆవరణయజమాని, ఆస్థలంలో ఒక ఫ్యాక్టరీ నిర్మించాలని సంకల్పించారని ఆక్కడివారు చెప్తున్నారు.

ఈ తుచ్ఛభూత శక్తికి ప్రతిక్రియ చేయాలని అక్కడివారు, కొందరి మాంత్రికుల సహాయంకూడా కోరారు, కాని మంత్ర తంత్రాలకు ఆ పని సాధ్యం కాదని తెలుస్తోంది.

చికకలగూడా పోలీస్ సబ్ ఇన్స్‌పెక్టర్ సహాయం కూడా ఆవరణలోని ప్రజలు అపేక్షించారు. అది "బానామతి" దుర్వ్యాపారులు. అందుకు నేనేం చేయగలనని ఆయన అన్నారు.

పోనీ, ఎవరైనా సరే, ఇందుకు ప్రతిక్రియ చేయగలిగి ఈ ప్రమాదాన్ని నివారించగలిగితే తగిన బహుమానం ఇస్తామని ఆవరణ నివాసుల తరపున శ్రీ రాజేశ్వరరావు ప్రకటించారు.

ప్రభుత్వకార్యాలయాలకు నేడు సెలవు

హైదరాబాద్, జనవరి 5(ఎ.ఎన్.ఎస్)

క్రికెట్ ఆట సందర్భంగా జనవరి 8వ తేదీ సెలవు దినంగా ప్రభుత్వం ప్రకటించినందున, ఆ దినము జట్వాడా చేయాల్సిన పెన్షన్ జీతములను వచ్చేజట్వాడా తేదీకి బాయిదా వేసారని తెలుస్తోంది.

కమ్యూనికేషన్ సౌకర్యాల అభివృద్ధికి మెదక్ జిల్లా పరిషత్ కృషి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 5

మెదక్ జిల్లాలో కమ్యూనికేషన్ సౌకర్యాల అభివృద్ధికి తెలంగాణాప్రాంతీయ సంఘం 76 లక్షల రూపాయలను మంజూరుచేసినదని జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ జగపతిరావు చెప్పారు.

మెదక్ జిల్లా పరిషత్‌కు కేటాయించిన యీ మొత్తంలో 44.42 లక్షల రూపాయలను వినియోగించి చేపట్టిన నిర్మాణాత్మకరంగ కృషి పూర్తిచేసినదని శ్రీ జగపతిరావు చెప్పారు.

గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేసే కార్యక్రమంలో మెదక్ జిల్లాను అలక్ష్యం చేస్తున్నారని పరిషత్ అధ్యక్షులు అన్నారు.

జిల్లా పరిషత్ కార్యదర్శి శ్రీ వి. రామచంద్రారెడ్డి, విద్యాశాఖాధికారి శ్రీ సర్వారాజ్ అలీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ అల్తాఫ్ హుస్సేన్ కూడా పత్రికా గోష్ఠికి హాజరైనారు.

కిరోసిన్ ఆయిల్ కోటా పెంపు

హైదరాబాద్, జనవరి 5

చిల్లర వర్తకులకు ఇస్తున్న కిరోసిన్ ఆయిల్ కోటాను 76 డబ్బాలనుండినూరు డబ్బాలకు పెంచించినట్లు జిల్లాకలెక్టరు శ్రీ వానుదేవరావు నేడుప్రకటించారు

సినిమా డైరీ

దిల్ పాడ్	-	జబ్ జబ్ ఫూల్ ఖిలే
దీపక్	-	ఆడజాతికు
సాగర్	-	రాముడు భీముడు
ప్యారజే జీ	-	గుమ్‌నామ్
కమల్	-	రత్నమాల
ప్యాలెస్	-	ఫరార్
లిబర్టీ	-	పేటిపేటి
రాయల్	-	హాకీకత్
జనంత్	-	వక్త్
అజంతా	-	వక్త్
నవరంగ్	-	గుమ్ నామ్
జమరుద్	-	ఆర్జూ
అలంకార్	-	పెళ్లికానుక
మినర్వా	-	ఆర్జూ
అంజలి	-	కథానాయకుడికథ
డ్రీమ్‌ల్యాండ్	-	ఎస్టేట్‌ఇన్ సైప్రస్
ప్లాజా	-	6వ డేస్ ఎట్ సీకింగ్
నటరాజ్	-	హాకీకత్
ప్రకాశ్	-	రస్తేపాజే
జియా	-	చాంద్‌బీర్ మార్చ్
టివోలి	-	ఎగేదరింగ్‌ఆఫ్ ఈగల్స్
ఎంబసి	-	ది గ్రేట్ ఎస్కేప్
రాజేశ్వర్	-	శ్రీ సింహాచల క్షేత్రమహిమ
ఆశోక్	-	కథానాయకుడు కథ
మనోహర్	-	ఫరార్
లైట్ హౌస్	-	ది స్టీవ్ ఆఫ్ సైల్

మొదటి సీను అందరూ త్రిలే:

ఆంధ్రదేశములో అఖండ విజ్రంభణ 40 మంది కళాబృందముతో

హైదరాబాద్-గాంధీభవనములో

8.1.66 రాత్రి 10 గంటలకు-శనివారం

ది ఆంధ్రా ఆర్టిస్టు అసోసియేషన్ (రిజిష్టర్డ్ నెం. 58/61) వారిచే

కురుక్షేత్రం

కృష్ణులు: శ్రీమతి చాదేశ్వరి-వేమూరి రామయ్య (బి. కాం. బి. ఎల్.) ఏసిపాటి, ఎ. వి. సుబ్బారావు

అర్జు: శ్రీమతి టి. కనకం, బి. వి. బ్రహ్మయ్య, చిరుమామిల్ల

ధర్మ: పి. సూరిబాబు, గుడిమెట్ల సుబ్బారావు

భీము: విక్రమరామారావు, అక్కల వెంకటేశ్వర్లు

దుర్యో: శ్రీమతి అబ్బూరి కమలాదేవి, యండ్రప్రగడ వారాయణరావు

నవంట వెంకటరత్నం

కృష్ణు: అబ్బూరి ఆదివారాయణ శర్మ, షేక్ చిన్నమీరా, శ్రీమతి శేషకుమారి

రేట్లు: రు. 10, 5, 3, 2

అడ్వాన్స్ బుకింగు 5-1-66 తేదీ నుండి సికింద్రాబాద్ ఆనంద భవన్ వద్దనూ, హైదరాబాద్ బృందావన్ హోటల్ వద్దనూ, మైసూర్ కెఫే, దానయ్యగారి కొట్లు వద్దనూ, పాటకం రోజున హాలు వద్దనూ టిక్కెట్లు అమ్మబడును.

టివియస్ రిట్రెడింగ్ వైశిష్ట్యానికి నిదర్శనము

ఇది టివియస్ రిట్రెడ్ చేసిన టైరు

56,394 మైళ్ళు

వచ్చింది

ఇంకా పనిచేస్తుంది*

పైర్ల రిపోర్ట్

మొట్ట మొదట ట్రెడ్ డెప్తు	16.987	మైళ్ళు
కరపిరి తరువాత ట్రెడ్ డెప్తు	41.873	మైళ్ళు
రెండోసారి తరువాత ట్రెడ్ డెప్తు	15.331	మైళ్ళు. మొత్తం —
	18.000	మైళ్ళుకూడా వస్తుంది.

ఇది రెండవ రిట్రెడ్ పెడుతున్నది. మద్రాసులాంటి మహా ట్రెడ్ వేడి వత్తు. టివియస్ రిట్రెడింగ్‌లో ఇంకెంత అసాధారణ పైర్ ఉన్నదో సామాన్యం. ఆశ్చర్యంగా, గ్రద్దగా, జాగరూకతతో రిట్రెడింగ్ చేయకపోయినచో ఇది సాధ్యమయింది.

ఇదే మేము ఇక్కడ చేసేది:

1. పైర్లకు శుభ్రపరచి, గాజా పెంపిస్తాము. పెంచు, రాపు పైరు లంగు పూర్వ వర్తమాన కొలతలను, ఆగాలను ఖచ్చితంగా రిపేరుచేసి. పేరిశతం రిట్రెడింగ్‌కి సిద్ధం చేస్తాము. 2. అవసరమైనచోట కొత్త పైరును వేర్చి కేసింగుతో దృఢపరుస్తాము. 3. రిట్రెడింగుకు ఉపయోగించే రబ్బరును ప్రత్యేక కాంపౌండర్ శాస్త్రజ్ఞులు తయారుచేస్తారు. ఎక్కువ కండిషన్ గదులలో భద్రపరచి ఉంచిన రబ్బరు ఇది.

టివియస్ రిట్రెడ్ పైరు మొత్తమ్మీద చాలా మైలు వస్తుంది. పైరు పెట్టినంత ఒక్కొక్క రూపాయికి మీకు ఎక్కువ మైళ్ళు గ్యారంటీ.

టివియస్ ఇండియాలో ఎక్కడ కావలసినా పెట్రోల్ పంపుల్లో పైర్లు.

టివియస్ సుందరమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్

(టివియస్ గ్రూప్)

ప్యార్టరీలు: మధురై-మైసూర్-కోయంబత్తూరు

బెంగళూరు-తిరువన్నెలై-తిరుచురాపల్లి

మరింత, ఇది ప్రత్యేకం వాడకంలో ఉన్న పైరు చిత్రము. రోడ్లమీద వాడినప్పుడు అయిన్లో తయారవుతుంది.

సంక్రాంతి పండుగకోసం

మీరు కొనదలచినట్లయితే

మా వద్దకు విచ్చేయండి

Shakti Silks

స్టాలు

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనలో

గాంధీభవన్ గేటు ప్రక్కన

ప్రతి చెరిలీన్ ప్యాంట్ పీసుతోను ఒకజత "STRETCHLON" (స్ట్రెచ్‌లాన్) సాక్సు ఉచితంగా ఇవ్వబడును.

(JP)

నేడే ప్రారంభం!

మధ్యాహ్నం 12 గంటలకు

Satyam

* చెరిలీన్ * చెరిలీన్ - వూల్ * చెరిలీన్ కాటన్

సూటింగులు - షర్టింగులకు

ప్రత్యేక కేంద్రం

ఇచేగాక

శ్రీలకోనం ప్రత్యేకమైన వస్త్రాలు కూడా వున్నాయి

* పర్మనెంట్ ప్లీటెడ్ స్కర్టున

* పురుషులకు, పిల్లలకు దుస్తులు

Satyam

స త్య ం

2-4-39, ఎమ్ జి. రోడ్, సికింద్రాబాద్

ఫోన్ : 78619

అందరూ విచ్చేయ ప్రార్థన :

క్రొత్తది!

తలనొప్పా? రొంపా? ఫ్లూ?

అవెదన®

avedan

आवेदन

అద్భుతముగు 'ఎమెకో'తో త్వరగా, సురక్షితముగా, నిశ్చయముగా తగ్గిపోవును

అవెదన్ అద్భుతమైన మైనది, దీనిని వాడి చూడండి. తల నొప్పిని పంటి పోటు, నడ్డి నొప్పి, కండరముల నొప్పి, రొంప, ఫ్లూ మరియు బాధగానుండు రోజులలోను శీఘ్రమైన, చాలా సమర్థవంతమైన నివారణము అవెదన్ స్క్వాష్ వారిచే కనుగొనబడినది.

అవెదన్ సాటిలేనిది! ఇది అద్భుతముగు ఎసెపెతో సురక్షితముగు, శీఘ్రముగా, ప్రభావముగా బాధను నివారించు ఇతర ఔషధములను కలిపి తయారు చేయబడినది.

అవెదన్ నిరపాయమైనది, ప్రభావమైనది, అలవాటు అవదిది. తక్షణము స్వీకరించుటకు చిక్కైన బాధ నివారిణి.

మోతాదు 1-2 బిళ్ళలు

బిళ్ళకు ఇంచుమించు 8 సైనలు మాత్రమే!

అవెదన్®

సారాబాయ్ కెమికల్స్

నిమిషాలలో పనిచేయును- విశ్రాంతి గంటల కొలది ఉంచును!

®ఎం 3 3 రిజిస్టరుకలదు

Printed by K. R. Pamidimarao B.A for the Proprietors of the DeccanChronicle Press 36 Sarojini DeviRoad, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal,M.E.E. Editor Gora Sastry.